

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట








### ఫిర్యాదు వస్తే వెంటనే

# పరిష్కారం

**ప్రజావాణిపై కలెక్టర్ కఠిన ఆదేశాలు**

**ఒక్కరోజే 90 వినతులు స్వీకరణ**

**సమస్యలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం**



**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును సత్వరంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భూ సర్వే, రెవెన్యూ సమస్యలు, గృహ నిర్మాణ పథకాలు, వృద్ధాప్య పెన్షన్లు, మున్సిపాలిటీ


-మిగతా 2లో..


### కలెక్టరేట్ భవన ఆవరణలో రోడ్ల

# నిర్మాణం చేపట్టాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



### పోలీస్ ప్రజవాణికి 9

# ఫిర్యాదులు

**జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



**నాగర్ కర్నూల్ : 23 మార్చి (ప్రజా జ్యోతి)** పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణిలో ఫిర్యాదు దారుల నుండి 09 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్వీకరించారు. ఫిర్యాదుదారులసమస్య లను విని చట్టప్రకారం పరిష్కరించాలనిసంబందిత అధికారులకు సూచనలు చేశారు. 9 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 2,


-మిగతా 2లో..


### ఇసుక తవ్వకాలపై నిబంధనలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు

**నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూలు మార్చి 23** జిల్లాలో ఎక్కడేనా అనధికార తవ్వకాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ హెచ్చరిస్తూ, పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా లో అక్రమ ఇసుక తవ్వకాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖతో సమన్వయం పెంచి ప్రత్యేక దృష్టి సారించాలని,


-మిగతా 2లో..


**గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



### రుణాల వసూలులో అలసత్వం

# వహించొద్దు

గద్వాల మార్చి 23 స్త్రీనిధి రుణాల వసూలులో జిల్లా చాలా వెనుకబడిందని, రికవరీ చేయడంలో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం సాయంత్రం ఐడిఓసి సమావేశపు మందిరంలో


-మిగతా 2లో..

## ఇసుక తవ్వకాలపై నిబంధనలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు

అన్ని శాఖల అధికారులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా ఐడిఓసీ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, అక్రమ ఇసుక తవ్వకం,ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, పైన జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్లు అమరేందర్, జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలో ఎక్కడైనా అనధికార తవ్వకాలు జరిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిస్తూ, పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఇసుక బుకింగ్ పూర్తిగా ఆన్లైన్ విధానంలో మన ఇసుక వాహనం యాప్ ద్వారానే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్ లైన్ బుకింగ్ అనుమతించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని 15 ఇసుక రీచ్ ల నుండి తరలించే ఇసుక ప్రక్రియలు పూర్తిగా ఆన్లైన్ ప్రక్రియ ద్వారానే ఇసుకను తరలించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలో ఇటీవల నెంబర్ ప్లేట్లు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలు గుర్తించబడిన నేపథ్యంలో, అలాంటి వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నెంబర్ ప్లేట్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు కనిపిస్తే, వాటిని తక్షణమే సీజ్ చేసి, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మరింత కఠినతరం చేయాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాత్రిపూట ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఇసుక రవాణాలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నిరంతర తనిఖీలు చేపట్టాలని నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేకుండా సంచరించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రతీ ఇసుక రీచులకు సీసీ కెమెరాల ను ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన రీచ్ ల వద్ద అదనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు,

అవసరమైతే ప్రతి రీచ్ వద్ద డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో అక్రమ ఇసుక డంపులను గుర్తించాలని, గుర్తించిన ఇసుకను చట్టబద్ధంగా నియమిత ప్రదేశాలకు తరలించాలని,అక్రమ రవాణా, డంపులు ఏర్పాటు చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు చేపట్టాలని, గృహ అవసరాల కోసం ఇసుకను పారదర్శకంగా, సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, వివిధ శాఖల అభివృద్ధి పనులకు, వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమైన ఇసుక సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అవసరాలకు వినియోగించి ఇసుకను ఆన్లైన్లోనే తరలింపు ప్రక్రియను నిర్వహించాలని, జిల్లాలో ప్రత్యేకంగా ఒక రీచ్ ను గుర్తించి రిచ్ ద్వారానే ప్రభుత్వ అవసరాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మైనింగ్ అధికారిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తరలింపులు, నెంబర్ ప్లేట్ లేకుండా తరలించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి తెలిపారు. అక్రమ ఇసుక తరలింపు ప్రక్రియను పూర్తిస్థాయిలో నిరోధించడానికి మైనింగ్, రెవిన్యూ శాఖతో సమన్వయంతో చేసుకుంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లాలో ఎక్కడ అక్రమ ఇసుక తవ్వకాలతో జరిగే ప్రదేశాలపై పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ వెల్లడించారు. రాత్రిపూట నిర్వహించే ఇసుక తరలింపు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. తాహసిల్దార్ల పోలీసుల సహకారంతో అక్రమంగా జరిగే తవ్వకాలపై గట్టి నిఘా ఉంచాలని జిల్లాలో ఇసుక పారదర్శకత పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుక తరలించే వాహనాలపై గట్టిగా ఉంచాలని ఎస్పి సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డీఎస్పీలు, ఆర్టీవో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, తాహసిల్దార్లు, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ భవన ఆవరణలో రోడ్ల నిర్మాణం చేపట్టాలి




నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 23 (ప్రజా జ్యోతి) నూతన కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం సింగారం మలుపు దారి వద్ద నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. భవనం ఆవరణ లో అంతర్గత రహదారుల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రధాన రహదారికి కలెక్టరేట్ భవన సముదాయం వరకు సమాంతరంగా రోడ్డు వేయాలన్నారు. అలాగే భవన సముదాయానికి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను అక్కడి నుంచి తొలగించి కొద్ది దూరంలో ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. భవనం చుట్టూ నాలుగు వైపులా మొక్కలు పెట్టి గ్రీనరీ ఏర్పాటు చేయాలని డీఆర్డీవో మొగులప్ప కు చెప్పారు. కలెక్టరేట్ సముదాయంతో పాటు బయట రోడ్లు, ఇతర పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీ.ఈ.ఈ రాములు, పంచాయతీ రాజ్ ఈ ఈ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రుణాల వసూలులో అలసత్వం

# వహించొద్దు

స్త్రీ నిధి రుణాల వసూలుకు సంబంధించి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జోగులాంబ గద్వాల జిల్లాలో 2119 స్వయం సహాయక సంఘాలకు చెందిన 8283 మంది సభ్యులకు స్త్రీనిధి కింద రుణాలు ఇస్తే రూ.10.88 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. 8 మండలాల్లో కోటి రూపాయల చొప్పున బకాయిలు ఉన్నాయని 45 రోజుల్లోగా ఇక్కడి సిబ్బంది రూ.20 లక్షలు, మిగిలిన మండలాల వారు రూ.10 లక్షల చొప్పున పెండింగ్ బకాయిలను వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోకుండా సొంత ప్రయోజనాలకు వినియోగిస్తే ఉపయోగం లేదన్నారు. ప్రతి సభ్యురాలు తీసుకున్న రుణాలతో వ్యాపారాలు, వృత్తులు చేసుకొని ఆర్థికంగా ఎదిగితేనే రుణాలను తిరిగి చెల్లించగలుగుతారన్నారు. సంబంధిత మండలాల ఏపీఎంలు, సీసీలు, వివో లు రికవరీ యాక్షన్ ప్లాన్ తయారుచేసి స్త్రీ నిధి రుణాల బకాయిలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. బకాయి పడ్డ వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని నిర్దేశిత సమయంలోగా చెల్లించకుంటే మరోసారి నోటీసులు అందజేసి అప్పటికి స్పందించకుంటే అవసరమైతే చట్ట ప్రకారం కేసులు పెట్టవచ్చన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేస్తుంటే కొంతమంది తిరిగి చెల్లించకుండా తమ పలుకుబడిని ఉపయోగించడం సరికాదన్నారు. పిఎండిడికేవై లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిఎం ఎఫ్ఎంఈ (ప్రధానమంత్రి ఫార్మైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్) కింద జిల్లాకు ఐదువేల యూనిట్ల వరకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇందులో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.40 వేల చొప్పున ప్రత్యేక రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో నిర్దేశిత సమయంలో కనీసం 400 యూనిట్లను గ్రౌండింగ్ చేయగలిగితే మిగతా యూనిట్లు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. సంబంధిత అధికారుల అలసత్వం కారణంగా జిల్లాకు మంజూరైన నిధులు వెనక్కి వెళితే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. పలు రంగాల్లో వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్త్రీనిధి జనరల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ సందీప్, డిఆర్డిఏ ఏపిడి శ్రీనివాస్, ఎల్ డిఎం శ్రీనివాసరావు, డిపిఎంలు, ఆయా మండలాల ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ ప్రజవాణికి 9

# ఫిర్యాదులు

తగు న్యాయం గురించి 5,కుటుంబ తగాదాలు 02 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేసారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకోవాలని,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కారం చేసి,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ అన్నారు.

## ఫిర్యాదు వస్తే వెంటనే

# పరిష్కారం

మరియు పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై మొత్తం 90 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

ప్రతి ఫిర్యాదు దారిని కలెక్టర్ శ్రద్ధగా విని, సమస్యల స్వభావాన్ని అర్థం చేసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా వచ్చిన వినతులపై నిర్దిష్ట కాలపరిమితిలో స్పందిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జడ్పి సీఈఓ, ఇంచార్జ డిపిఓ వెంకట్ రెడ్డి, ఆర్‌డిఓ నవీన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 23 (ప్రజా జ్యోతి)**




భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రోజు 20 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడారు. భారతదేశమును పరాయి పాలన నుంచి విడిపించేందుకు తమ ప్రాణాలను తృణ ప్రాణంగా వదిలిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజు గురు సుక్దేవులని వారి ఆశయాల కోసం నేటి యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.1928 సంవత్సరంలో హిందుస్థాన్ రిపబ్లికం అసోసియేషన్కు సోషలిస్టు పదాన్ని చేర్చి దాన్ని హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థగా మార్పు చేసిన అంశంలో భగత్సింగ్ యొక్క పాత్ర ప్రముఖమైనదని అన్నారు. ఆ తర్వాత సోషలిస్ట్ పదాన్ని రాజ్యాంగంలో చేర్చారని అన్నారు .భారతదేశంలో సోషలిజం రావాలని భగత్ సింగ్ కలలుగన్నారని అయితే నేటి పాలకులు భగత్ సింగ్ ను మాటల్లో పొగుడుతూ చేతుల్లో భగత్ సింగ్ ఆశయాలకు నీళ్లు వదులుతున్నారని విమర్శించారు. సోషలిస్ట్ అనే పదం నేడు మతోన్మాదులకు నచ్చడం లేదని ఈ దేశాన్ని మత ప్రాతిపదిక మీద నిర్మించాలని విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే మన లౌకిక రాజ్యాంగాన్ని మార్పు చేయాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. మూఢవిశ్వాసులతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు బ్రిటిష్ వలస పాలనపై కొదమ సింహం వలే పోరాటం చేసిన వీర యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన దీశాలి భగత్ సింగ్ . నేడు మరో రూపకంగా వస్తున్న సామ్రాజ్యవాద రూపం అమెరికా, ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇరాన్ పై దాడి చెస్తున్నాయని ఇరాన్లో అమాయకపు ప్రజలను, పసిపిల్లలను క్షిపనులతో దాడి చేసి హతమారుస్తున్నారని ఇది దారుణమని విమర్శించారు. ఇరాన్ పై దాడిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రపంచపు పోలీసులా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు విధానాల పైన ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే నిజమైన భగత్ సింగ్ వారసత్వాన్ని కొనసాగించిన వారమవుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కే కాశప్ప, రైతు సంఘం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, సిఐటియు జిల్లా నాయకులు నరహరి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మహమ్మద్ అలీ, గోటూర్ మల్లేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భీంరాజ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి






**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి మార్చి 23( ప్రజా జ్యోతి)**

తెలంగాణ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి బండమీది బలరాం ,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శశికళ, జిల్లా కార్యదర్శి శ్రీమతి శివకుమారి మాట్లాడుతూ..... అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు రూ.18,000/-ల వేతనం పెంచాలి. ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేసారు. ఎన్ఈపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ అన్నారు 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి. మార్చి 16 నుండి ఒక పూట బడిని నిర్ణయించాలి. టీచర్స్, హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెలంతా సెలవులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని కోరుతూ కార్మికులు కోరేటివి గొంతమ్మ కోరికలు కావు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు అంతకు ముందు మున్సిపల్ పార్క్ నుండి ర్యాలిగా కలెక్టరేట్ కు వెళ్లి ఎ ఓ శ్రీధర్ కు వినతిపత్రం అందజేసారు.. ఈ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి,సిఐటియు జిల్లా నాయకులు నరహరి, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు పుష్ప,జ్యోతి, నారాయణమ్మ ,రాధ,విజయలక్ష్మి హారిక, వనమాల, పద్మ, చంద్రకళ ఉమామహేశ్వరి,పద్మ, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అందని డబ్బులు

**చిన్నంబావి, మార్చి 23 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు రెండు నెలలు గడిచినా కూలి డబ్బులు ఇంకా అందలేదు. దీంతో కూలీలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.రోజువారి కూలీపై ఆధారపడి జీవించే కుటుంబాలు రెండు నెలలు గడిచినా డబ్బులు ఖాతాలో జమ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండల్లో కష్టపడి పనిచేసినప్పటికీ కూలికి తగిన ప్రతిఫలం సమయానికి అందకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ అవసరాల కోసం దుకాణదారుల వద్ద అప్పులు తీసుకుని జీవనం కొనసాగిస్తున్నామని, ఇప్పుడు ఆ అప్పులు తీర్చమని ఒత్తిడి పెరుగుతోందని కూలీలు చెబుతున్నారు. కనీసం ప్రతి 15 రోజులకు ఒకసారి అయినా కూలి డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అదే విధంగా, తీవ్ర ఎండల్లో పనిచేస్తున్న కూలీల కోసం పనిస్థలాల్లో తాగునీరు, మజ్జిగ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ కూలి డబ్బులు విడుదల చేసి తమ సమస్యలు పరిష్కరించాలని కూలీలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 23( ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో కొనసాగుతున్న పరీక్షా సరళిని ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. సోమవారం నాటి పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని ఆరా తీశారు.

## ప్రజావాణికి 37 ఫిర్యాదులు

**-ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి**

**- కలెక్టర్ ప్రతీక్ జైన్.**



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 23 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 37 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పైన ప్రశ్నిస్తే అర్ధరాత్రి పూట అరెస్టులా?

## బిజెపి మండల అధ్యక్షులు కేతూరి నారాయణ

**కొల్లాపూర్ మార్చి 23 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పైన బిజెపి పార్టీ నాయకులు పోరాటాలు చేస్తుంటే అర్ధరాత్రి కొల్లాపూర్ పోలీస్ స్టేషన్కు పెంట్లవెల్లి స్టేషన్లో బిజెపి నాయకులను అరెస్టులు చేస్తారా, ఇదేనా మీకు కాంగ్రెస్ ప్రభుత్వము ఏఐసిసి అధ్యక్షులు పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ నేర్పించిన సభ్యత సంస్కారం. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో మొండి చేయి చూపించిందని బిజెపి పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అర్ధరాత్రి అరెస్టులు చేస్తారా, అంటూ రాష్ట్ర ప్రభుత్వ పై ధ్వజమెత్తిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ, ఇదేనా ప్రజాస్వామ్యం మన భారత రాజ్యాంగం సంస్కారం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే అక్రమ అరెస్టులా, కేతూరి నారాయణ మాట్లాడుతూ. సోయి తప్పి పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ప్రక్షాళన నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడి పెడితే దొంగల్లా అర్ధరాత్రి పోలీసులతో అరెస్ట్ చేయిస్తారా. ఖబర్దార్

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు గ్రామ గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పైన ప్రజలకు వివరించి మీకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయి. కేంద్రం నుంచి వచ్చే బడ్జెట్లో ప్రజలకు సద్వినియోగం చేయకుండా, మీ సొంత స్వభావాలకు ఖజానాలో మూటలు కట్టుకుంటున్న ప్రజా పాలన ప్రభుత్వంలో పాలకవర్గం మంత్రులు, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన ఈ విధంగా ఉంది త్వరలోనే వీళ్ళ ప్రభుత్వాన్ని ఎండగట్టే రోజులు వస్తాయని మాట్లాడా. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందే వరకు గ్రామాలలో ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుంది, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో, తులం బంగారం ఆడబిడ్డలకు ఇవ్వలేదు. చేయూత నేతలకు 4000- రూపాయలు ఇస్తామని వాటిని నెరవేర్చలేదు, ఆడబిడ్డలకు నెలకు 2500- రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. అదేవిధంగా దివ్యాంగులకు 6000- రూపాయలు ఇస్తామని చెప్పి మొండి చేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం, కౌలు రైతులకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు బ్యాంకు రైతు అకౌంట్లో వేస్తామని చెప్పి వాటిని






నెరవేర్చలేదు, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మీ బుడిబుడుకల గారడి. మాయమాటలతో గద్దెన ఎక్కి కూర్చున్న కాంగ్రెస్ ప్రభుత్వం, త్వరలోనే భారతీయ జనతా పార్టీ ద్వారా బుద్ధి చెబుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు బిజెపి మండల అధ్యక్షులు కేతూరి నారాయణ. కాంగ్రెస్ పార్టీ ఎజెండా మేనిఫెస్టో లేని మూసి సుందరీకరణ మాత్రం ఒక లక్ష యాభై వేల కోట్లతో చేస్తామని ప్రజా పాలన ప్రభుత్వ పాలకవర్గం చెబుతున్నది, కానీ తెలంగాణ రాష్ట్రంలో అన్నమో రామచంద్ర అంటున్నా రైతుల గోస కనపడుతలేదా వినపడుతలేదా ప్రభుత్వానికి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున బిజెపి సర్పంచులు, జిల్లా నాయకులు, మండల గ్రామ నాయకులు డిమాండ్ చేశారు.

# భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం

## సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల, గోపాల్ దీన్నే, గోవర్ధనగిరి, బొల్లారం గ్రామాలలో భగత్ సింగ్, రాజుగురు సుఖుదేవుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలదండ వేసి పార్టీ కార్యకర్తలు నాయకులు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ తెల్లదొరలకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రం రావాలని తన ప్రాణాన్ని ప్రాణంగా పెట్టినటువంటి వీర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలోనే మత ఉన్మాదులకు వ్యతిరేకంగా,మన ధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా పోరాడి ప్రశ్నించిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. సమ సమాజం రావాలంటే దానికి సోషల్ జమే మార్గమని నమ్మిన వ్యక్తి భగత్ సింగ్. వారి ఆశయాల సాధన కోసం పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల నాయకులు ఎం కృష్ణయ్య, కృష్ణయ్య, బాలగౌడ్, కాజా హుస్సేన్, రవి ,ఎల్ఐసి వెంకటస్వామి, గోపాల్ దీన్నే ఉప సర్పంచ్ వెంకటయ్య , భాస్కర్, ఈశ్వర్, రామకృష్ణ, నవీన్, రాముడు, నాగరాజు,కురు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**కొల్లాపూర్ మార్చి 23 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు కొత్తగా విధుల్లో చేరి బాధ్యతలను తీసుకున్న ఎస్ఐ పవన్ కుమార్ ను భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు సోమవారం రోజు పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొత్తగా బాధ్యతలను తీసుకున్న ఎస్ఐ పవన్ కుమార్ డ్యూటీలో ఉన్న ఎస్సై పవన్ కుమారును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు ౘ తెలంగాణ ఆర్ఎస్పి ఫౌండేషన్ డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య. మల్లేశ్వరం 8వ వార్డు మెంబర్ బంకల మూర్తి. బిఎస్పి పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నాయకులు బంకల లక్ష్మణ్. వాల్మీకి సంగం మండల ౘ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భోగ్యం రామచందర్ నాయుడు, బోగ్యం కురుమయ్య నాయుడు, బిఆర్ఎస్ గ్రామ యువ నాయకులు బంకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీతో వ్యవసాయ పరికరాల పంపిణీ




**మహమ్మదాబాద్ మార్చి 23 ( ప్రజా జ్యోతి )**

మండలంలోని నంచర్ల గ్రామంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల భాగంగా అందజేసిన ఈ పరికరాలు రైతులకు పనితీరును మెరుగుపరచడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.ఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగయ్య, వ్యవసాయ అధికారి నరేందర్, ఏఈఓలు మౌనిక, నిఖిత పాల్గొని లబ్ధిదారులకు పరికరాలను అందజేశారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని వారు సూచించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన రైతుకు మూడు రోజులు జైలు శిక్ష.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**



మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ సమీపంలో సోమవారం ఎస్సై జె నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డుపై వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా చిన్నంబాయి మండలం మియాపూర్ గ్రామానికి చెందిన జి రాముడు 42 సంవత్సరాలు తండ్రి జంబులయ్య వృత్తి వ్యవసాయం మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు కేసును విచారించిన జిల్లా జడ్జి శ్రీలత రాముడికి మూడు రోజులు జైలు శిక్ష విధించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చెత్తకుప్పల్లో మంటలు కాదు ముందస్తు జాగ్రత్తలే ముఖ్యం

### - డంపింగ్ యార్డు తనిఖీలో అదనపు కలెక్టర్ కీలక ఆదేశాలు

**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని వీరన్నపేటలో ఉన్న చెత్త సేకరణ కేంద్రం (డంపింగ్ యార్డు)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సోమవారం సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి పొడి చెత్తపై నీరు చల్లడం ద్వారా మంటలు రాకుండా అదుపులో ఉంచాలని ఆదేశించారు. వర్మీ కంపోస్టు యూనిట్లను కూడా పరిశీలించిన ఆయన, వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని సూచించారు. డంపింగ్ యార్డులో పనిచేస్తున్న సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. పట్టణ శుభ్రతలో భాగంగా చెత్త నిర్వహణను క్రమబద్ధంగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.



# అవమానాలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ సర్పంచులు, కౌన్సిలర్లు

**కొల్లాపూర్ మార్చి 23 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ తరపు నుండి గ్రామాలలో గెలిచిన సర్పంచ్లను అధికార పార్టీ ప్రోటోకాల్ ప్రకారంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే దిశలో భారత రాష్ట్ర సమితి పార్టీ సర్పంచులను కౌన్సిలర్లను స్థానిక ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు భారత రాష్ట్ర సమితి పార్టీ సర్పంచులను అగౌరవ పరుస్తున్నారని అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు లేరంటూ కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ సర్పంచులు కౌన్సిలర్లు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసనలను వ్యక్తం చేశారు.అక్కడి నుండి ఎమ్మార్వో కార్యాలయం వద్దకు వెళ్లి అక్కడ ధర్నా నిరసనలు వ్యక్తం చేశారు. మంత్రి ఇలాకలలో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచులకు సరైన సమాచారము ఇవ్వకుండా ప్రభుత్వ నుండి వస్తున్న పథకాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపవాస్యం చేస్తున్నారని సోమవారం రోజు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసనలు వ్యక్తం చేశారు. అందులో భాగంగా మొలచింతలపల్లి గ్రామ సర్పంచ్ మేకల వరలక్ష్మి కొల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద మీడియా ముందు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పులపైన అధికార పక్షానికి ఒక ఓరియెంటేషన్ సెషన్ పెట్టాలి.కేవలం తెలంగాణ రాష్ట్రాన్ని అపవాదుకు గురి చేస్తే, దివాలా తీసిందని దుష్ప్రచారం చేస్తే నష్టపోయేది రాష్ట్రమే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన కేంద్ర ఆర్థిక సంస్థలు స్పష్టంగా వివరించాయి సోషియో ఎకనామిక్ సర్వే కూడా కేంద్ర ప్రభుత్వం నిర్వహించి నిజాలను చెప్పింది. స్టేట్ ఓన్డ్ టాక్స్ రెవెన్యూస్‌లో దేశంలోనే ఉత్తమ స్థానంలో తెలంగాణను నిలబెట్టింది మా ప్రభుత్వం. దర్జాగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మీ చేతుల్లో పెట్టాము కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆదాయం అంచనాలకు అందడం లేదు. ఒకప్పుడు ఉస్సేన్ బోల్ట్ లెక్క పరిగెత్తిన ఆర్థిక వ్యవస్థ ఈరోజు తెలంగాణలో ఎందుకు చతికిలపడింది?

ఆర్థిక చక్రం పూర్తిగా అపసవ్య దిశలో ఎందుకు తిరుగుతున్నదో కాంగ్రెస్ సమాధానం చెప్పాలి.

రెవెన్యూ మిగులు రాష్ట్రానికి ఎందుకు ఇంత ఇబ్బందికరమైన పరిస్థితి వస్తున్నది? కరోనా కాలంలో మాత్రమే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉంది.. మళ్ళీ కాంగ్రెస్ కాలంలోనే ఇట్లాంటి పరిస్థితి వస్తున్నది. ఉన్న డే ఎకానమీని ఖరాబ్ చేసి నైట్ ఎకానమీ తీసుకువస్తాం అంటున్నారు మీరు తీసుకురానున్నది నైట్ ఎకానమీ కాదు, దారం తెగిన తెలంగాణ కైట్ ఎకానమీ మాదిరిగా మార్చిర్రు మీరు.తలసరి ఆదాయంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన నాయకత్వం కేసీఆర్ గారిది. కానీ ఈరోజు రాష్ట్రం తలసరి ఆదాయంలో 6వ స్థానానికి పడిపోయాము రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది వెహికల్ రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది, జీఎస్టీ గ్రోత్ తగ్గింది మందు గమనం మాత్రం బ్రహ్మాండంగా జరుగుతుంది మార్కెట్లో జోరు లేదు దుకాణాల్లో గిరాకీ



లేదు అంతా నెగటివ్ సెంటిమెంట్ అయిపోయింది.లాభాలు ఉన్నవాళ్లకే మంత్రి. సారా దుకాణాలు తెరవాలని డిమాండ్లు చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కూడా చూస్తున్నాము.

ఒకప్పుడు నీరో చక్రవర్తి గురించి చూశాము ఇప్పుడు జీరో చక్రవర్తిని చూస్తున్నాము ప్రజల ఆస్తులను జీరో వాల్యూ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఈయనే ఉన్నారు.ఈ మొత్తం ఆర్థిక వ్యవస్థ ఈ పరిస్థితికి రావడానికి నెగటివ్ మైండ్‌సెట్, నెగటివ్ పాలసీలే ప్రధాన కారణం.

టీ-హబ్ సైతం చాయ్ అమ్ముకునే దుకాణం అనుకున్నారో ఏమో తెలియదు కానీ అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు అందులోకి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు.

అంటే అర్థం ఏందంటే ముఖ్యమంత్రి గారికి తెలియకుండా ఆర్డర్లు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చినాక ప్రజల ఆర్థిక స్తోమత భారీగా పెరిగింది, కుటుంబ ఆదాయం పెరిగింది కుటుంబ తలసరి ఆదాయంలో కూడా దేశంలోనే అత్యధిక అత్యుత్తమ స్థానంలో ఉన్నది అంటే తెలంగాణ అని. రాష్ట్రం ఈరోజు నాలుగు ఐదు నెలలుగా నెగటివ్ ద్రవ్యోల్బణం చవిచూస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే నెగటివ్ ఆలోచనలు నెగటివ్ ప్రచారాలు చేసింర్రు కేవలం పొలిటికల్ ప్రాపగాండా కోసం రాష్ట్రాన్ని పతనావస్థకు తీసుకుపోతున్నారు.

గ్లోబల్ సమిట్ అని చెప్పి ఒక గోబెల్స్ కాన్ఫరెన్స్ పెట్టి 5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులు అంటూ ప్రచారం చేసుకున్నారు ఒక్కొక్క పత్రిక ఒక్కొక్క పెట్టుబడుల నంబర్‌ని రాసింది. 100 కోట్ల రూపాయల టెంట్ వేసి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బొమ్మలు చూపించి ప్రచారం చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరి అందరినీ కోటీశ్వరులుగా చేస్తే కోటి ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రం అవుతుంది ఎందుకు ఇలాంటి అసత్యాలు, ఆచరణ సాధ్యం కాని మాటలను ఎందుకు చెబుతున్నారు?

డావోస్‌తో పాటు మొన్న జరిగిన కాన్ఫరెన్స్ అన్నిటి పైన కలిపి ఒక శ్వేతపత్రాన్ని రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల అంశంపైన విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. మేము ఫార్మా సిటీ కోసం 14 వేల ఎకరాలను సేకరించాము కానీ అక్కడ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వంలోకి రాకముందు ప్రజలకు తిరిగి ఇస్తామని చెప్పారు.

కానీ ఈరోజు ప్రభుత్వం అక్కడ గ్రాఫిక్స్ మాయాజాలంతో ఫ్యూచర్ సిటీ పేరు చెప్పి అబద్ధాలు చెప్తున్నది ఫార్మా సిటీ భూసేకరణ కేవలం ఫార్మా అవసరాల కోసమే వాడుకోవాలనే నిబంధనలు ఉన్నాయి.

అయినా ఇవన్నీ పక్కన పెట్టి కంపెనీలకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఇండ్లు ఇస్తామని చెప్పి అందరినీ మోసం చేస్తున్నది. ఫ్యూచర్ సిటీ అని చెప్పి ఇంకొక మోసానికి పాల్పడుతున్నది.కాలుష్యకారక పరిశ్రమలు వద్దు అని చెప్పి ఆరోజు పోరాటం చేసిన కాంగ్రెస్ నేతలు, ఈరోజు మధ్యలో పరిశ్రమలు పెట్టి ఏ విధంగా ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేస్తారు?ఇన్ని అబద్ధాలు చెబితే పారిశ్రామికవేత్తలకు ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది? రాష్ట్రంలో పారిశ్రామికవేత్తల తుపాకీ పెట్టి బెదిరిస్తే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తారా అన్న విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలి.గ్లోబల్ సమిట్ అని ఏర్పాటు చేసిన సమావేశంలోనే ప్రపంచంలోని అనేకమంది ఆర్థికవేత్తలు గత ప్రభుత్వం యొక్క ఘనత గురించి చెప్పారు.ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావుతో పాటు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయర్ నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి వంటి వాళ్లందరూ కూడా తెలంగాణ సాధించిన అద్భుతమైన ఆర్థిక ప్రగతిని మీ ముందట స్పష్టంగా దిమ్మతిరిగే సమాధానం చెప్పారు.ఒక్కప్పుడు హిరణ్యకశపుడు ఆయన రాజ్యంలో నారాయణ మంత్రం వినొద్దు అని నిషేధించినట్టుగానే ఈరోజు తెలంగాణలో కేసీఆర్ పేరు లేకుండా కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామంటే తెలంగాణ అణువణువునా అడుగడుగునా కేసీఆర్ ఆనవాళ్లే ఉన్నాయి.

కేసీఆర్ గారి ఆనవాళ్లను చెరిపేసే శక్తి ఎవరికీ లేదు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కూర్చున్న సచివాలయం, కమాండ్ కంట్రోల్, ఫ్యూచర్ సిటీ చివరికి తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రాబడి 2024-25లో అంచనాల్లో సగంకూడారాలేదు. 2023-24లో రూ. 14,295 కోట్లు వస్తే.. 2024-25 లో రూ. 8473 కోట్లకు పతనమైంది.పదేండ్ల కాలంలో 25 శాతం సగటు గ్రోత్ రేటుతో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లింది రిజిస్ట్రేషన్ ఆదాయం.ఇప్పుడంతా నేలచూపులు గత ఏడాది అంచనాలు తగ్గించి ఈసారి రూ. 19 వేల కోట్లు టార్గెట్ పెట్టుకున్నారు.అందులో జనవరి నాటికి చేరుకున్నది 64 శాతమే కరోనా తర్వాత ఇది సెకండ్ లోయస్ట్. కరోనా కాలంలో కూడా ప్రజలకు ఇలాంటి పరిస్థితులు లేవు రైతులకు కష్టాలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు రైతులకు కష్టాలు వచ్చాయి ఇప్పటికైనా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులను కలుపుకొని గ్రామాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా మాకు సమాచారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సర్పంచులు డిప్యూటీ సర్పంచులు మునిసిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

# పరీక్షలు సజావుగా నిర్వహించాలి

### ఎస్.ఎస్.సి కేంద్రం తనిఖీలో కలెక్టర్ ఖుష్బూ గుప్త ఆదేశాలు

**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.సి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలిస్తూ అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతించరాదని చీఫ్ సూపరింటెండెంట్‌కు స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ కూలి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎస్.ఎస్.సి పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా



నిర్వహించాలనీ, ఎలాంటి సమస్యలకు తావు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జడ్చర్లలో పథకాలపై దృష్టి

**- ఎం.పి.డి.ఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సమీక్ష**
**- ఉపాధి హామీ, పన్ను వసూళ్లు, ఇందిరమ్మ ఇళ్లపై అధికారులకు సూచనలు**

**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జడ్చర్ల ఎం.పి.డి.ఓ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎంపీడీఓ, ఎంపీవో, ఏఈ (పీఆర్)లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధి హామీ పథకం పనుల పురోగతి, ఆస్తి పన్ను వసూళ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పథకాల అమలు పారదర్శకంగా ఉండేలా చూడాలని, లబ్ధిదారులకు ప్రయోజనం చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-ప్రజావాణికి 34 ఫిర్యాదులు -అదనపు కలెక్టర్ అమరేందర్**



**నాగర్ కర్నూల్ : మార్చి 23 (ప్రజా జ్యోతి)**

కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు అమరేందర్ ఏవో చంద్రశేఖర్,అదనపు కలెక్టర్లు, అమరేందర్,జి.వీ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ప్రజా సమస్యల అర్జీలు స్వీకరించారు.అనంతరంఅదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందనిఅన్నారు.నేటి ప్రజావాణికి 34 ఫిర్యాదులు వచ్చాయని,ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,అధికారులుపాల్గొన్నారు.



# “సబ్సిడీతో స్వయం ఉపాధి - యువతకు కొత్త దారులు”

## - ఎస్.సి యాక్షన్ ప్లాన్ కింద ఈ-వాహనాలు, సోలార్ యూనిట్లకు భారీ ప్రోత్సాహం

**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేయాలని లక్ష్యంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ కీలక పథకాలను ప్రకటించింది.
“ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26” కింద వివిధ ఉపాధి అవకాశాలకు సబ్సిడీతో రుణాలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్/చైర్మన్ తెలిపారు. ఇందులో భాగంగా రూ.1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు 90% సబ్సిడీ, రూ.3 లక్షల విలువ గల త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటోలకు (ప్యాసింజర్/గూడ్స్) 70% సబ్సిడీ, అలాగే రూ.3 నుండి రూ.7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ యూనిట్లకు (రూ.5 లక్షల వరకు 60% సబ్సిడీ) రుణాలు అందించనున్నట్లు తెలిపారు.
ఈ పథకాల కోసం 21-50 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఉపాధి వాహనాల కోసం, 21-60 సంవత్సరాల వయస్సు గల వారు భూసంబంధ, వ్యవసాయ మరియు సోలార్ పరికరాల పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదు.
దరఖాస్తుదారులు మీ సేవ ద్వారా పొందిన కుల ధృవపత్రం, ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు , డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు కలిగి ఉండాలి. బీపీఎల్ కింద ఉన్న అర్హులైన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ౧+ూదీవీమీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా మార్చి 17 నుండి 24, 2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారు సంబంధిత పత్రాల రెండు జిరాక్స్ ప్రతులను మహబూబ్‌నగర్ కలెక్టరేట్ , మొదటి అంతస్తు, గది నం.105లోని ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాలి.
మరిన్ని వివరాల కోసం 9849905996 నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**చిన్నంబావి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బీజేపీ చేపట్టిన ‘అసెంబ్లీ ముట్టడి’ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రయత్నంలో భాగంగా పోలీసులు చిన్నంబావి మండలంలో బీజేపీ నాయకులను తెల్లవారుజామునే అరెస్ట్ చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, కొల్లాపూర్ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు నేతృత్వంలో ఈ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. చిన్నంబావి బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్యతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, ఇతర బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా బొగ్గు కురుమయ్య, జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఎన్ని ఆంక్షలు విధించినా, ఎన్ని అరెస్టులు చేసినా ప్రజల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.మేకల చెన్నయ్య, గణేష్ రెడ్డి, సాయి ప్రణీత్ గౌడ్, సంపత్ కుమార్ తదితర నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని



ఆరోపించారు. రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి వంటి కీలక అంశాలను పక్కన పెట్టి ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు.అరెస్టు అయిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెగ్గర శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ప్రధాన కార్యదర్శి సంపత్, గణేష్ రెడ్డి, మేకల చెన్నయ్య యాదవ్, సాయి ప్రణీత్ తదితరులు ఉన్నారు.

# ఉరి కొయ్యను ముద్దాడిన నిజమైన దేశభక్తుడు షహీద్ భగత్ సింగ్

**మఖ్తల్ లో ఘనంగా షహీద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 23 (ప్రజా జ్యోతి): దేశ స్వతంత్రం కోసం ఉరి కొయ్యను ముద్దాడిన నిజమైన దేశభక్తులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవులు అని కే ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు,డి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం షహీద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో నారాయణపేట రోడ్డు చౌరస్తాలో పిడిఎస్ యూ, పి వై ఎల్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ కాంస్య విగ్రహానికి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సిద్దు,కే ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్,పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి,మహేష్, ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు,టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడుఏ జీ భుట్టో,బి భాస్కర్ పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కే ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు,డి చంద్రశేఖర్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శిసిద్ధూ,పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ దేశ దాస్య శృంఖలాలను క్షేదించడం కోసం బ్రిటిష్ పాలన వలసవిముక్తి , స్వేచ్ఛ స్వతంత్రాలుకావాలని, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను ఎదురొడ్డి పోరాడిన గొప్ప దేశభక్తులని1931 మార్చి 23న షహీద్ భగత్ సింగ్ ను బ్రిటిష్ పాలకులు ఉరిశిక్ష విధించారు. 23 ఏళ్ల ప్రాయంలోని ఉరికొయ్యని ముద్దాడిన గొప్ప దేశభక్తుడు, హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి బ్రిటిష్ వారిని సింహ స్వప్నం అయ్యాడు. జాతీయ ఉద్యమాన్ని క్రూరంగా అణిచివేసే కుట్రపూరిత ఆలోచనలతో నల్ల చట్టాలైన ప్రజాభద్రత బిల్లు వాణిజ్య వివాదాల బిల్లును 1929 ఏప్రిల్ 8న ఢిల్లీ సెంటర్లో ప్రవేశపెట్టిన నాడు కొపోద్రిక్తులైన భగత్ సింగ్ ప్రాణాలకు హాని తలపెట్టని బాంబులు విసిరిప్రజా వ్యతిరేక చట్టాల రద్దు చేయాలని నినదించారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ అక్కడే పారిపోకుండా నిలబడ్డారు. ప్రజల్లో దేశభక్తులు ఈ పని చేశామని ధైర్యంగా ప్రకటించారు ఆనాడు అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు. వారు కలలు కన్న భారతదేశం సంపూర్ణ స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వ సమాజం నేర్పుకోరుచుకోవాలంటూ విరమణ పొందారన్నారు. ఆనాటి బ్రిటిస్ సామ్రాజ్యవాద కబంధహస్తాల నుండి విముక్తి అయిన ,స్వేచ్ఛ స్వాతంత్రం సంపూర్ణంగా రాలేదన్నారు. నేడు అమెరికా సామ్రాజ్యవాద యుధోన్మాద చర్యలకు వత్తాసు పలుకుతూ ఆ దేశం విధించే కఠిన షరతులకుతలొగ్గి దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్నది. ఈ నేపథ్యంలో నేటి విద్యార్థులు యువకులు దేశ ప్రజలు సమానత్వం ప్రజాస్వానికి హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని భగత్ సింగ్ కల లు కన్నా సంపూర్ణ సమానత్వ, సమ సమాజ స్థాపనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి మల్లేష్, జిల్లా నాయకులు కృష్ణ కోశాధికారి గణేష్, ఇస్మాయిల్ కురుమూర్తి కనకరాయుడు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు. దేశభక్తి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన జాతీయ విప్లవకారుల జీవిత చరిత్రలను తెలుసుకోవలసిన అవసరం చాలా ఉందన్నారు దీనికోసం మార్చి 27 మక్తల్ పట్టణంలో భగత్ సింగ్ చౌరస్తాలో ఫోటో స్వతంత్ర సమరయోధుల, విప్లవ వీరుల ,త్యాగ ధనుల (ఛాయా చిత్ర ప్రదర్శన )ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అందుకు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



# భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు**



**అచ్చంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి)**
అచ్చంపేట పట్టణంలో టీఎన్జీవో భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభను నిర్వహించడం జరిగింది అనంతరం భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి జిల్లా ఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. భగత్ సింగ్ చిన్న వయసులోనే ఉరుకంబాన్ని ముద్దాడిన యువకిశోరం అని అన్నారు దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన విప్లవ యోధుడని వారు అన్నారు పార్లమెంటులో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు అనంతరం మండల అధ్యక్షునిగా మల్లయ్య కార్యదర్శినిగా అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా పార్వతమ్మ చిన్నయ్య కమిటీ సభ్యులుగా కొమ్ము నిరంజన్ మల్లమ్మ ఆంజనేయులు ఎన్నికయ్యారు

# మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 23 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం ఆపిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సమైక్య భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి భూమి పూజ నిర్వహించా రు.స్థానిక పాత ప్రాథమిక పాఠశాల దగ్గర గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ అంజిలమ్మ హనుమంతు , కాశీనాథ్ ప్రశాంత్ మాధవ్ రమేష్ రాము అనిల్ గణేష్ నరసింహ బాలకృష్ణ మారమణమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రి ప్రాంగణంలో కుక్కల సంచారం

**-యాజమాన్యం అప్రమత్తం**
**- రోగుల భద్రత కోసం చర్యలు... మున్సిపల్‌తో సమన్వయం**

**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబ్‌నగర్ పరిసరాలలో కుక్కల సంచారం గురించి ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యం స్పందించింది. ఈ సమస్యను గమనించిన ఆసుపత్రి అధికారులు, సంబంధిత మున్సిపల్ అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మున్సిపల్ అధికారులు, కుక్కల నియంత్రణ కోసం కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం కుక్కలను హానిచేయడం లేదా చంపడం అనుమతించబడదని స్పష్టం చేసిన అధికారులు, నియంత్రణ చర్యలు చట్టబద్ధంగా కొనసాగుతాయని తెలిపారు.ఇక ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో జాగ్రత్తలు పాటించాలని ఆసుపత్రి యాజమాన్యం సూచించింది.ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు.



# మహిళల చేతి వృత్తికి మేళా వేదిక

**- శిల్పారామంలో మినీ సరస్ ఘన ప్రారంభం**
**- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ కల్పన లక్ష్యం**

**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన మినీ సరస్ మేళాను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గ్రామాభివృద్ధి సంస్థలు, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మేళా ఈ నెల 29 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళల ఆత్మనిర్భరతకు ఈ మేళా వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. మేళాలో ఉమ్మడి జిల్లాకు చెందిన నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల ద్వారా సుమారు 50 స్టాళ్లు ఏర్పాటు చేశారు. వీటిలో గ్రామీణ, పట్టణ మహిళలు తయారు చేసిన వివిధ హస్తకళా ఉత్పత్తులు, ఆహార పదార్థాలు ప్రదర్శనతో పాటు అమ్మకానికి ఉంచారు.

ప్రారంభం అనంతరం కలెక్టర్ పలు స్టాళ్లను సందర్శించి, మహిళలతో మాట్లాడి వారి ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, బ్యాంకు రుణాలపై వివరాలు తెలుసుకున్నారు. డి.ఆర్.డి.ఎ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. మేళాలో



'భరోసా' పోలీస్ విభాగం, వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ క్యాంప్, బీసీ సంక్షేమ శాఖ, ఎస్‌బీఐ బ్యాంక్ తదితర శాఖల స్టాళ్లు కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

శిల్పారామం పర్యాటక ప్రదేశం కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి, మేళా సందడి ఆస్వాదించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పి, డిప్యూటీ మేయర్ సురేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్‌డీఏ అధికారి నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, నాబార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో డ్రైనేజీ సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**ధన్వాడ మార్చి 23(ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ అభివృద్ధి దిశగా తీర్చి దిద్దేందుకు కిష్టాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ 7 లక్షలతో డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కొండయ్య ప్రారంభించారు గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు

ఈ సందర్భంగా సర్పంచ్ కొండయ్య మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తగ్గించేందుకు మరియు ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని కోరారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు సభ్యులు పాల్గొన్నారు

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ధన్వాడ మధుసూదన్ రావు విజయం



**ధన్వాడ మార్చి 23(ప్రజా జ్యోతి)**

బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన ధన్వాడ కు చెందిన న్యాయవాది మధుసూదన్ రావు మరోసారి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఆయన గెలుపుతో ప్రాంతీయ న్యాయవాదుల్లో ఆనందం వ్యక్తమైందిమధుసూదన్ రావు గతంలో కూడా సభ్యుడిగా సేవలు అందిస్తూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన విషయం తెలిసిందే మరోసారి ఆయనకు అవకాశం రావడంతో న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు స్నేహితులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం వేగం పెంచిన నగరపాలక సంస్థ






**మహబూబ్‌నగర్, మార్చి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థలో ఆస్తి పన్ను, నీటి పన్ను మరియు ఇతర పన్నుల వసూళ్లను పూర్తిస్థాయిలో చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయడానికి మంగళవారం నుంచి ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బృందం లక్ష్యాలను నిర్దేశించుకుని సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పొందాలంటే నగరపాలక సంస్థ ఇంకా రూ.7 కోట్లు పన్ను వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోలేకపోతే నగరానికి రావాల్సిన నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్నతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల అరెస్ట్

ధన్వాడ మార్చి 23 (ప్రజా జ్యోతి)

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చీ రామచందరావు నేతృత్వంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంటి వద్ద నుంచే ఎస్సై వెంకటేష్ గౌడ్ బీజేపీ నేతలను అరెస్ట్ చేసి ధన్వాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారుఈ అరెస్టులను తీవ్రంగా ఖండించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శంకు ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అరాచక పాలన సాగిస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత విధానాలతో వంచిస్తున్నారని విమర్శించారు పేదల జీవితాలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని పేర్కొంటూ ప్రభుత్వాన్ని నిలదీశారుఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఉదయభాను మాకం సురేందర్ రాఘవేందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి సాయికుమార్ తదితరులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు



# అప్పులపై స్పష్టత ఇవ్వాలి

**- రాష్ట్ర ప్రభుత్వంపై లక్ష్మారెడ్డి తీవ్ర విమర్శలు**
**-పాలనలో లోపాలు, హామీల అమలు లో విఫలం...**
**-కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్**

జడ్చర్ల, మార్చి 23, ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం చేసిన భారీ అప్పులపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. జడ్చర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం సుమారు 3.5 లక్షల కోట్ల అప్పులు చేశామని చెబుతున్న నేపథ్యంలో ఆ నిధులు ఎక్కడ వినియోగించారో వెల్లడించాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో కాళేశ్వరం ప్రాజెక్ట్, రైతుబంధు, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అలాంటి ఫలితాలు కనిపించడం లేదని విమర్శించారు. బడ్జెట్‌లో అనేక పథకాలను తగ్గించారని, ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. పాలనలో అవినీతి పెరిగిందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహబూబ్నగర్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, సీనియర్ నాయకులు రామ్మోహన్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, డి. సతీష్, బొక్క మహేష్, లత, హాఫిజ్, వంగూరు నర్సింహా యాదవ్, శంకర్ నాయక్, ఇమ్ము, పటోళ్ల నాగిరెడ్డి, ముఖిద్, వంగూరు శ్రీనివాస్ యాదవ్, రాజేందర్ గౌడ్, పెద్ది వెంకటేష్, నరేష్ ముదిరాజ్, సంతు చారి, డప్పు విజయ్, ఈట శ్రీనివాస్, అజర్, విజయ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

